జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 15 నవంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య

వివరాలు 3లో..





# అభివృద్ధి పథంలో.... పరిగి నియోజకవర్గం

- 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు
- 140 ఎకరాల్లో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు
- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :పరిగి పట్టణం దగ్గర గల ప్రాంతాలు హెచ్.యం.డి.ఏ పరిధిలో కి వచ్చాయని, కావున మరిన్ని నిధులు మంజూరు అవుతాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు అలాగే 25 కోట్ల రూపాయలు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయని, అదేవిధంగా పరిగి పట్టణంలో ఒక అధునాతన మైన పార్కు నిర్మిస్తున్నామని తెలిపారు. 140 ఎకరాల్లో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు నిర్మిస్తున్నామని, లక్నాపూర్ లో టూరిజం

12లో..

## రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యత అందరిపై ఉంది

వివరాలు 12లో..



## గచ్చిబౌలిలో ముగిసిన రెసోనెన్స్ రెసోఫెస్ట్ 2025




2లో..

## నేడు జరగబోయే పుస్తక ప్రదర్శనకు విజయవంతం చేయాలి

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునురి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** జాతీయ గ్రంథాలయాలు మానసిక శాస్త్రం, మ్యూజియం వంటి కార్యక్రమాలను సందర్శించేందుకు గ్రంథాలయాలు కీలక ప్రదేశాలని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రారంభమైనటువంటి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ ఆవరణలో ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హాజరై గ్రంథాల య సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భ ంగా బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు నిర్వహించనున్న పుస్తక ప్రదర్శన ద్వారా గ్రంథాలయంలో గల విజ్ఞాన సంపదను అందరూ వినియోగించ ుకోవాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త పడాల రఘు రాములు, పాఠకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణేష్‌కు స్వీట్ తినిపిస్తూ అభినందనలు తెలియజేస్తున్న జంపన ప్రతాప్.





**బోయిన్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ విజయోత ్సవాల్లో భాగంగా శుక్రవారం కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ఎమ్మెల్యే గణేష్‌కు స్వీట్ తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహభరితంగా పాల్గొని ఒకరికొకరు అభినందనలు తెలిపుకు న్నారు.కాంగ్రెస్ ఈ విజయం ఉపఎన్నికల్లో పార్టీ బలం మరింత పెరిగినట్టుగా నాయకులు పేర్కొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** చందానగర్ నేటి బాలలే రేపటి పౌరులని అని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్, హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజ య్ కుమార్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని చందా నగర్ పిజెఆర్ స్టేడియంలో బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.ఈ సంధర్భంగా క్రీడల్లో రాణిస్తున్న పసువురు చిన్నారులకు టిఫిన్ బ్యాగ్ లతో పాటు క్రీడబాలలకు స్వీట్లు పంచిపెట్టారు. చిన్నారుల తమ జీవితంలో రాణించలంటే క్రమశిక్షణ ఏంతో అవసరమని కొండ విజయ్ కుమార్ తెలిపారు. చిన్నారులు క్రీడలతో దేహ దారుడ్యంతో పాటు క్రమశిక్షణ పోందవచ్చని తెలిపా రు.ఈ కార్యక్రమంలో పలు క్రీడ శిక్షకులతో పాటు చిన్నారుల తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో ముగిసిన రెసోనెన్స్ రెసోఫెస్ట్ 2025

**- రెసోఫెస్ట్ 2025లో శ్రీ ఎన్. వి. రమణ గారు పాల్గొని, రెసోనెన్స్ స్కూల్స్ హైదరాబాద్‌లో 16 కొత్త క్యాంపసుల ప్రారంభాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. ప్రముఖుల రాకతో సందడిగా మారిన ప్రాంగణం విద్యార్థులకు ఇది ఒక మరుపురాణి అనుభూతి**



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు, రెసోనెన్స్ స్కూల్స్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మక వార్షిక సాంస్కృతిక మహెూత్స వం 'రెసోఫెస్ట్ 2025' గచ్చిబౌలి స్టేడియంలో రెండో రోజు ఘనంగా నిర్వహించ ారు. ఈ ముగింపు వేడుకలలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్. వి. రమణ మాట్లాడుతూ... ఎటువంటి నిర్బంధం లేకుండా కలలతో, ఆశలతో ఉండే వయస్సు ఇదన్నారు. వేగంగా మారుతున్న ఇంటర్నెట్ యుగంలో మన జీవి తం పూర్తిగా టెక్నాలజీపై ఆధారపడుతోందన్నారు. కోరుకోకపోయినా, ప్రతికూల ప్రభావాలు మీపై పడే అవకాశాలు ఎక్కువ అన్నారు. సోషల్ మీడియా అనవ సరమైన విషయాలతో నిండి ఉందని, కాస్త జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎప్పుడూ ఇతరులతో పోల్చుకోవద్దన్నారు. ప్రతి వ్యక్తికి తనదైన వ్యక్తిత్వం, తనదైన మేధస్సు ఉంటుందన్నారు. ఒక స్పష్టమైన లక్ష్యం పెట్టుకోవాలన్నారు. దానిపై దృష్టి పెట్టి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు, మిత్రులు, సమాజం, ఉపాధ్యాయుల ఒత్తిడి వల్ల కొన్నిసార్లు స్ట్రెస్ అనిపించవచ్చునా న్నరు. భవిష్యత్తు ఎలా ఉండబోతుం దో తెలియక గందరగోళం కలగవచ్చన్నారు. కానీ ఈరోజు అవకాశాలు అపారం గా ఉన్నాయన్నారు. ఇష్టంలేని వృత్తిని ఎంచుకోవాల్సిన అవసరం లేదన్నారు. కలలను సాకారం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో కనిపించేది చూసి ఆకర్షితులు కావొద్దన్నారు. అవి చాలా వరకు నిజం కావన్నారు. ఆన్‌లైన్‌లో అధిక సమయం గడపడం తగ్గించాలన్నారు. విద్యలో నైతిక విలువలు, జీవిత పాఠాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలు కూడా యువతపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కానీ నిజ జీవితం, సినిమా రెండు పూర్తిగా వేరన్నారు. ఆ కల్పిత ప్రపంచంలో ఇరుక్కోవద్దన్నారు. నగరం, గ్రామం మధ్య పెరుగుతున్న అంతరం కూడా ఒక సవాలు అన్నారు.నగరాల్లో చదువుతున్న యువత గ్రామీణ వాస్తవాలు, సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే నేలను తాకినట్లు నిలబడగలుగుతారన్నారు.జీవితం గొప్ప గురువని, అది నేర్పే పాఠాలకు ప్రత్యామ్నాయం లేదన్నారు. భారత్ ప్రపంచ నాయకత్వం వైపు దూసుకుపోతుందన్నారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్ లావు రతయ్య మాట్లాడుతూ.... నా శిష్యుడు పూర్ణచంద్రరావు ప్రతిష్ఠాత్మక సంస్థను నడిపిస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంటర్ ఫైనల్స్,ఎంసెట్, జేఈఈ,నీట్ పరీక్షలు ముందున్న ఈ దశ విద్యా ప్రయాణంలో అత్యంత కీలకమైనదన్నారు.వచ్చే మూడు నెలలు మీ భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత ముఖ్యమైన సమయం అన్నారు.రోజుకు ఒక్క గంట కన్నా తక్కువ స్క్రీన్ టైమ్ ఉండేలా చూసుకోవాలన్నారు. కష్ట పడాలన్నారు. కృషిపై విశ్వాసం ఉంచాలన్నారు.ఎంసెట్ లేదా ఇతర పోటీ పరీక్షల్లో ఆశించిన ర్యాంక్ రాకపోయినా నిరుత్సాహ పడవద్దన్నారు. ప్రస్తుతం అవకాశాలు ఇంజనీరింగ్, మెడిసిన్ కంటే ఎంతో విస్తృతంగా ఉన్నాయన్నారు. భారతదేశం ప్రపంచ నాయకత్వం వైపు పయనిస్తోందన్నారు. ఆ అద్భుత ప్రయాణంలో భాగస్వాములు కావడానికి సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మాధాపూర్ రితిరాజ్ హాజరయ్యారు. సినిమా రంగం నుంచి వచ్చిన దర్శకులు, నటులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దర్శకులు అనిల్ రావిపూడి,నాగ్ అశ్విన్, నటులు సాయి ధరం తేజ్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ లో నైతికంగా బీఆర్ఎస్ పార్టీదే విజయం

**రవీందర్ యాదవ్**

**కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది**

**ఈ ఎన్నిక రౌడీయిజంతో జరిగింది**

**అక్రమాలతో గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ది**

**ఈసీ పూర్తిగా విఫలం అయ్యింది**

**శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**

**పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా విజయం సాధించిందని శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించి ఓట్లు వేయించుకున్నారు అని మండిపడ్డారు.ఈ ఎన్నిక రౌడీయిజంతో జరిగిందని విమర్శలు గుప్పించారు.ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రవీందర్ యాదవ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు అని కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందని తీవ్ర విమర్శలు చేశారు.ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ గెలుపు అసలు గెలుపే కాదని, నైతికంగా బీఆర్ఎస్ పార్టీ గెలిచింది అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో మరింతగా జనంలోకి వెళ్తాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై ప్రజా పోరాటాలు చేస్తాము అని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలు మర్చిపోవద్దు -మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీ.హెచ్.ప్రీతి రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :** మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని మర్చిపోవద్దని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి అన్నారు. హైబిజ్ వన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్తీక మహెూత్సవం కార్యక్రమం నగరంలోని ధరమ్ కరణ్ రోడ్ లోని ఎం.సి.హెచ్ గ్రౌండ్ లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు హెూమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు ఇలాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరగనున్నాయి. మొదటి రోజు శ్రీ గణపతి హెూమంతో మొదలై ఆపై వేదాద్రి అర్చకుల ఆధ్వర్యంలో, వేద మంత్రాల ఉచ్చరణలతో శ్రీ మహా చండీ హెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డా.సీహెచ్ ప్రీతి రెడ్డి హాజరై మహాచండి హెూమంలో పాల్గొన్నారు. మొదటిరోజు పూజలకు వందలాది భక్తులు హాజరై భగవంతుని కృపకు పాత్రులయ్యారు.



# ఆదివారం తాడు బందు దేవాలయం లో మహాన్నకోట మహోత్సవం.

**- తాడు బందు ఆలయం లోని వీరాంజనేయస్వామి**



**బోయినపల్లి, నంబర్14. (ప్రజా జ్యోతి):** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద నగరంలో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ తాడు బందు దేవాలయం లో ఆదివారం ఉదయం యాభై ఆరవ భోగ మహా అన్నకూటి మహోత్సవ ను వేదపండితుల అద్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మధ్యాహ్నం ఒంటిగంటకు దివ్యజ్యోతి దర్శనము ఉంటుందని ఆలయాల ఈ ఓ నరేదర్ తెలిపారు . వేలాది మంది ఆవు ప్రేమికులు జంతు ప్రేమికులు ,భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు. అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరుపుకుంటారు. అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన ఆహార పర్వతం ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని, దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ ,భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఇలాంటి కార్యక్రమాలు హిందువుల ఐక్యతకు తోడుపడ్తాయని ఆలయ ప్రధాన అర్చకుడు సత్యం భక్తులకు విజ్ఞప్తి చేసారు.

# నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులు

**- పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్**
**- బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేత**





**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):**నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులు అని పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దల దయాకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంగా పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ లను అందజేశారు. అలాగే స్కూల్ పెయింటింగ్ కు సంబంధించి పెద్దోళ్ల గోపాల్ 11 వేలు, పెద్దోళ్ల సుదర్శన్ 11 వేలు, పెద్దోళ్ల ప్రభాకర్ 10 వేలు, మంగళ యాదగిరి స్వామి 10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులని అన్నారు. పిల్లలు చదువులో రాణించడంతో పాటు వారి వినూత్న ఆలోచనలకు, సృజనాత్మకతకు పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్, కనకమామిడి తిరుపతిరెడ్డి గురుస్వామి, సుబుద్ధి గురుస్వామి, గాంధీ గురు స్వామి, సురేందర్ రెడ్డి, కృష్ణ, మహేందర్ రెడ్డి స్వాములు దామోదర్, శ్రీకాంత్ శ్రీశైలం పెద్దోళ్ల మల్లయ్య, బంటు యాదగిరి, పెద్దోళ్ల గోపాల్, గ్రామ పెద్దలు యువకులు పాఠశాల ఉపాధ్యాయులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య**








**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామవాసి మంగలి లక్ష్మమ్మ కు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల నెరవేరింది అన్నారు. నియోజకవర్గంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లు గుండాల గ్రామంలో ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుండాల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడే ఘనంగా ఏవీఎస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** సాగర్ జాతీయ రహదారి ఆనుకొని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ గణేష్ టెంపుల్ సమీపంలో నేడు ఏవీఎస్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ అభిలాష్ రెడ్డి, డాక్టర్ వంశీధర్ రెడ్డి, డాక్టరు శ్రీనివాసులు బొడ్ల, డాక్టర్ అగ్గిడి శ్రీశైలం,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన హాస్పిటల్ ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ,ప్రముఖ రాజకీయ నాయకులు హాజరవుతారని వారు తెలిపారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందించాలని లక్ష్యంతో అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్న గూడలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పల్లవి కిడ్స్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పల్లవి కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించి బాలల దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థులు నృత్యాలు నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థులు తయారుచేసిన అలంకరణలు చిత్రాలతో అందంగా తీర్చిదిద్దారు. స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొని పిల్లలకు చాక్లెట్లు పండ్లు పంచి బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ... చిన్నారుల సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి బాలుడు తన కళలను నిజం చేసుకునేలా విద్యా వాతావరణ కల్పించడమే మా లక్ష్యం అని తెలిపారు. అనంతరం బాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ఓటర్లు



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** సిఎం రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు తీర్పు ఇచ్చినందుకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీ తో గెలుపొందడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ కి కాలం చెల్లిందని,బిజెపి పార్టీ ని తెలంగాణ ప్రజలు నమ్మే స్థితి లో లేరని అన్నారు. కాంగ్రెస్ పార్ట్ ని ప్రజలు నమ్ముతున్నారని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఇంకో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అధికారంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఎ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ముఎ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్, టీం సభ్యుల ఆధ్వర్యంలో ముఎ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మియాపూర్ 108 డివిజన్ కి చెందిన డి.ఎస్. ఆర్. కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రశాంత్, భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్ రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు ముఎ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాలతోవారు ముఎ్వా సత్యనారాయణ ను సత్కరించడంతో పాటు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.

## అంజయ్య నగర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు సమస్య పరిష్కరించిన ఏనుగుల తిరుపతి.



**బోయిన్ పల్లి, నవంబర్ 14. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో చెట్ల కొమ్మలు ఇండ్లపైకి వాలడంతో స్థానిక బస్తీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం భారతీయ జనతా పార్టీ నాయకుడు ఏనుగుల తిరుపతి దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించారు. శుక్రవారం ఆర్టికల్చర్ శాఖ అధికారులు, ఎలక్ట్రిసిటీ శాఖ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిశీలించిన ఏనుగుల తిరుపతి సంబంధిత శాఖలను ఆదేశించడంతో అంజయ్యనగర్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. దీనితో బస్తీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమేష్, సత్యమూర్తి, శ్రీకాంత్ స్వామి, ఆర్టికల్చర్ శాఖ సిబ్బంది గణేశ్, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు చంద్రశేఖర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లమోలు శ్రీలత శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యం



**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలకళాకారుతాలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయి.నల్లమోలు శ్రీలత శశిహాయ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో సకలేవతశ్లోకాలు,అలరిపు,పుష్పాంజలి, అంశాలను అధిత్రి,సంహిత,శ్రీనిక, అనన్య,రితిక మొదలైన వారు ప్రదర్శించారు. అర్చన మిశ్ర శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శనలో గురు వందన,గణేష్ వందన, తీన్తాల్ అంశాలను దృశ్య, నిత్య, ట్విషా, డివిష మొదలైన వారు ప్రదర్శించారు. సాహితి అజ్జరపు శశిహ్యా బృందం భరతనాట్య ప్రదర్శనలో మూషిక వాహన,బ్రహ్మమొక్కటే, లాలీ క్రిష్ణయ్యా,మంగళం అంశాలను హంవీక, భవజ్ఞ, నిహారిక,తాన్విహ,చరిత,వర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**- కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నాయకులు వినతి**

**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ లో కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కుక్కల బెడద నివారించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వివిధ కాలనీలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని కుక్కల సంచారం వల్ల ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని వీధుల్లో ఎక్కడపడితే అక్కడ కుక్కలు దారిన పోయే వారిపై దాడి చేస్తున్నాయని వాహనాలపై వెళ్లే వారిని కూడా వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు వృద్ధులు మరింత భయపడు తున్నారని అన్నారు. కుక్కల బెడద వల్ల ఎవరికి ఎలాంటి హాని జరిగిన దాని పూర్తి



బాధ్యత ప్రభుత్వాన్ని, అధికారులదేనని అన్నారు. కుక్కల సమస్య పెరుగుతున్నం దున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారుల ను కోరారు. ఈ విషయంలో అధికారులు సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి అభి, శేఖర్ రెడ్డి, బాగా వెంకటేష్ మధుకర్ గణేష్ చాకలి శ్రీనివాస్, మిట్టు శివ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూకి ఘన నివాళులు**

**- అందరినీ ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**



**తలకొండపల్లి నవంబర్14 (ప్రజాజ్యోతి):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని అన్నారు.శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడి కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలల దినోత్సవం అంటే నెహ్రూ జయంతి కాబట్టి ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను చిన్నారులతో కలిసి ఉపాధ్యాయునీలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి




పూలమాలలు వేసి చిన్నారులతో కలిసి ఉపాధ్యాయునీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పావని మాట్లాడుతూ...నెహ్రూ అంటే చిన్నారులకు ఎంతో ఇష్టమని ఆయనను ప్రేమతో చాచా నెహ్రూ అని పిలిచేవారని,ఆయన పుట్టిన రోజును దేశమంతా చిల్డ్రన్స్ డేగా(బాలల దినోత్సవం) జరుపుకుంటారని అన్నారు.భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ ఎన్నో సేవలు అందించడం జరిగిందన్నారు.స్వతంత్ర ఉద్యమంలో గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ క్విట్ ఇండియా ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు.చిన్నారులు తమ జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ ఏంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు పావని తెలిపారు.ఈ సమావేశంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అబ్బురపరిచే విధంగా చిన్నారులు డాన్సులు చేసి ఆనందింప చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయునీలు మాదు పద్మ,పోగుల లక్ష్మీదేవి ,అయాలు మీసాల సునిత,దొరబాయి నాగమని,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ గెలుపు.. కాంగ్రెస్ నేతల సంబరాలు



**చేవెళ్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి ఆనందంతో స్వీట్లు తినిపించుకున్నారు. ప్రతి రౌండ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముందంజలో ఉండి 25 వేల మెజార్టీ సాధించడం కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయం అని వారు తెలిపారు. ప్రజా పాలనపై ప్రజలో మరింత నమ్మకం పెరిగిందని నేతలు అన్నారు. బిఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అందుకే జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, ఆగి రెడ్డి, మధుసూదన్ గుప్తా, మర్పల్లి కృష్ణారెడ్డి, వీరేందర్ రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, గుండాల రాములు, పడాల ప్రభాకర్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, పడాల రాములు, లొంక శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, జనార్ధన్, సత్తయ్య, సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, కేసారం రమేష్, భీమయ్య, జహంగీర్, శంకర్, జగన్ గౌడ్, పైండ్ల ప్రశాంత్, మైనార్టీ నాయకులు ఎండి ఖదీర్, రఫిక్, ఆఫ్రోజ్, లియాకత్, బురాన్ సురేష్, మహేందర్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం 8వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

**-మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహా**

**- బండ్లగూడ,ఖానాపూర్ లో జిల్లా 8వ మహాసభల విజయవంతం వాల్పోస్టర్ విడుదల**

**- పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు నరసింహా, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తలారి నరసింహ**





**రాజేంద్రనగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం 8వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు నరసింహ పిలుపునిచ్చారు. ఈ నెల నవంబర్ 18న జరిగేతెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 8వ జిల్లా మహాసభల కరపత్రాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడలో ముదిరాజ్ సొసైటీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,గుడి మల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా,జిల్లా మత్స్య కార్మిక సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 18వ తేదీన రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం లోని మక్త మాదారం క్రాస్ రోడ్ యాట నర్సింహా పంక్షన్ హాల్ లో తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 8వ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతూ పని చేస్తుందని, ఉచిత చేప పిల్లల పంపినికి 123 కోట్లు బడ్జెట్ కేటాయించి,ఖర్చు చేస్తుందని తెలిపారు. భవిష్యత్ లో కూడా ఇంకా అనేక సంక్షేమ పథకలు తీసుకొస్తామని అన్నారు.మత్స్యకారుల సమస్యలపై నిరంతరం పని చేస్తున్న మత్స్య కార్మిక సంఘం అభినందనలు తెలుపుతున్నామని అదే విధంగా ఈ నెల 18న జరిగే మత్స్యకారుల జిల్లా మహాసభ లను జయప్రదం కావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెనమోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహా, శంషాబాద్ మండల అధ్యక్షులు రాజేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**-సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**

**కాటేదాన్ లో సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం**



**రాజేంద్రనగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు.శుక్రవారం సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన కాటేదాన్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభ ఈనెల నవంబర్ 17,18వ తేదీన రంగారెడ్డి య ఇబ్రహీంపట్నం కేంద్రంలో నిర్వహించుచున్నాము. ఈ మహాసభలను విజయవంతం చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం, మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన ధరల అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐపీఎఫ్ రిటర్మెంట్ బెనిఫిట్ మౌలిక సదుపాయాలు కల్పిం చాలని అన్నారు. వంట షెడ్ల నిర్మాణం, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పదివేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి, మధ్యాహ్న భోజన సంస్థను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పకూడదని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ఇస్తున్నట్లుగా కోడిగుడ్లు ఇతర సామాగ్రి మధ్యాహ్నం భోజన కార్మికులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్కూల్లలో బడుగు బలహీన పేద ప్రజల పిల్లలు చదువుతున్నారు, వారిని అభివృద్ధి చేస్తామని చెప్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పిల్లల పోషణకు సంబంధించినటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పట్టించుకుంటేనే వారు నాణ్యమైన భోజనము ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నటువంటి పిల్లల అభివృద్ధి ఎలా జరుగుతుందని తెలిపారు. కాబట్టి అనేక సమస్యలు చర్చించుకొని ఈ మహాసభలో రాబోయే రోజుల్లో తమ సమస్యల పరిష్కారంలో కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లేందుకు ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఈ మహాసభలో మధ్యాహ్న భోజన కార్మికుల పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షులు జగదీష్,కిషన్, పెంటయ్య,వీరయ్య,సహాయ కార్యదర్శిలు స్వప్న, ఎల్లేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి నవంబర్14 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాలూరి వీరేశం కుటుంబ సభ్యులను గ్రామ స్థానిక నాయకులు శుక్రవారం పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు గౌరీ జ్యువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఎన్ఆర్ డెవలపర్స్ ఏమి రెడ్డి పాండురంగారెడ్డి వారు వారి తల్లిదండ్రులు కీ.శే ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి,మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డిల జ్ఞాపకార్థం రూ.5వేలు,మరియు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబడోకూరి ప్రభాకర్ రెడ్డి రూ.3వేలు రూపాయలు అలాగే స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ వెయ్యి రూపాయలతో కలిపి మొత్తంగా రూ.9వేలు శుక్రవారం మృతుడి తల్లికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,ఎండి తాహెర్,కాగుల కుమార్ యాదవ్,కడారి యాదయ్య,గొడుగు నాని,కాలురి యాదయ్య,గౌరెల్లి బిక్షపతి,గోసుల లక్ష్మణ్,గోసుల రాములు,తొగరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధం : ఘనంగా కేక్ మిక్సింగ్ కార్యక్రమం



**హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** : క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. శనివారం లక్డీకపుల్లోని అశోక హోటల్లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. హోటల్ సిబ్బందితో కలిసి హోటల్ ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హోటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. నెలరోజులపాటు కేకులు తయారు చేసి క్రిస్మస్, న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని హోటల్ సిబ్బంది, యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## పూజ సమయంలో చీర అగ్నికి ఆహుతి : మహిళ మృతి.



**బోయిన్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి భవాని నగర్ కు చెందిన అన్నపూర్ణ (57), (లేట్) నరసింహా చారి భార్య, మంగళవారం ఉదయం పూజగది లో పూజ నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ ఆమె చీరకు నిప్పుపట్టింది.కేకలు వినిపించడంతో ఇరుగుపొరుగు వారు వెంటనే చేరుకొని మంటలను ఆర్పి, గాయపడిన అన్నపూర్ణను గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె నవంబర్ 14 తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## నేడే బిసి ఆక్రోశ మహాసభ విజయవంతం చేయండి

**- బీసీ జేఏసీ చైర్మన్ దుస్సా యాదగిరి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నేడే కామారెడ్డి లో జరిగే బీసీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుస్స యాదగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు బీసీలను నాలుగు దశాబ్దాలుగా ఉద్యమం చేస్తున్న వారిని అణిచివేస్తూ ఉన్న ఈ అగ్రకులాల వ్యవస్థ చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా అన్నారుశనివారం 15న కామారెడ్డి లో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని జేఏసీ అధ్యక్షులు దుస్సా యాదగిరి అన్నారు బీసీలకు రాజకీయపరంగా ఉద్యోగ పరంగా దక్కవలసినటువంటి అన్ని రిజర్వేషన్లు కల్పించాలని మేం ఎంతో మాకు అంతే వాటా దక్కాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు బూటకు హామీలని అన్నారు రానున్న రోజులలో బీసీలదే రాజ్యాధికారం అని అన్నారు

## బోయినపల్లి కంసరిబజార్‌లో దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తున్న స్థానికులు. దొంగల వద్ద నుండి స్వాధీనం చేసిన 12 కిలోల ఇత్తడి తాంబాలాలు. ఫతేనగర్‌లోని షాపు నుండి రికవరీ చేసిన దేవాలయ పూజా సామాగ్రి.

**బోయినపల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి కంసరిబజార్‌లో రామాలయం దేవాలయం సమీపంలోని ఓ ఇంట్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలు స్థానికులను ఆందోళనకు గురిచేశాయి. గత శనివారం దేవాలయానికి సంబంధించిన పూజా సామాగ్రి దొంగిలించిన ఇద్దరు దొంగలు, మరోసారి అదే ప్రాంతంలో దొంగతనానికి యత్నించగా ప్రజల పేరీక్షలో చిక్కిపోయారు. గురువారం రాత్రి స్థానికులు అప్రమత్తమై దొంగలను పట్టుకుని 12 కిలోల బరువున్న మూడు ఇత్తడి తాంబాలాలను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని స్తంభానికి కట్టేసి బోయినపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దొంగలించిన వస్తువులను ఫతేనగర్‌లోని ఒక షాపు నుండి రికవరీ చేసి, ఇద్దరు దొంగలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం ఆయుజింగ్ ఆయుర్వేదిక్ క్లినిక్

**- బండారు వెంకన్న బాబు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఆయుర్వేదిక్ ఆయుజింగ్ సీఎం డి బండారు వెంకన్నబాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యంగా ఉన్న వారు, కోట్లతో, సమానం, పేద వారికి, అందుబాటు లో లేని ప్రస్తుత కార్పొరేట్, వైద్యం అతి తక్కువ ఖర్చుల తో పేద మధ్య తరగతి మరియు, ఉన్నత వర్గాల, వారందరికీ,అందుబాటులో, ఉండే చక్కటి, వైద్యం మా ప్రత్యేకత, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా, ఉంటుందని, ధీమా, వ్యక్తపరిచారు, ప్రతి మనిషికి ఏదో ఒక అనారోగ్య, కారణానికి గురై ఉంటారు, వారందరికీ, అందుబాటులో ఉండే ఆయుజింగ్ ఆయుర్వేదిక్ క్లినిక్ ఈ కార్యక్రమంలో ఓరుగంటి వంశీ డైరెక్టర్, పశుమర్తి, మల్లికార్జున్ వీరంకి వెంకటేశ్వర్లు, లీడర్లు టివి నారాయణ, ఎస్ నాగరాజు, సత్తిరాజు, సైదమ్మ,, డి లక్ష్మి,, రజాక్, శైలజ, వి. వెంకటేష్,వేముల కొండల్ గౌడ్, సుమారు 100 మంది పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ...



**కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంలో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో చిన్నారుల ఆట పాట నవ్వులతో రంగు రంగుల వేషధారణలతో పండుగ వాతావరణం లా మారింది. చిన్నారుల పై నెహ్రూ అపారమైన ప్రేమను గుర్తుచేసుకుంటూ, ఆయన జయంతిని సంతోషంతో జరుపుకున్నారు. టెడ్డి బేర్ వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. నృత్యాలు, పాటలు, ప్రసంగాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ఆనందాన్నిచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ,"ప్రతి పిల్లలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, నందానుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చివరగా విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచే బాలల దినోత్సవం విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

# శుభోదయ కాలనీలో నల్లా నీళ్లు బంద్

## ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధి కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీలో గత మూడు రోజులుగా నల్లా నీళ్లు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి కాలనీలో రెండు మూడు రోజులు త్రాగునీటి సరఫరా ఆగిపోయిన కాలనీవాసులకు పెద్దగా ఇబ్బంది అనిపించదు. ఎందుకంటే వారికి ప్రత్యామ్నాయంగా ఇళ్లలో బోరు బావి సౌకర్యం ఉంటుంది. ఇంటి పనులకు బోరు నీటిని వాడుకొని త్రాగడానికి ప్రత్యామ్నాయ మార్గం వెతుక్కుంటారు. కానీ శుభోదయ కాలనీ లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయి. ఈ కాలనీలో బోరు బావులు ఉన్న ఇండ్లను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు అంటే ఆశ్చర్య పడే అవసరం లేదు. ఈ కాలనీలో నివసిస్తున్న వారు రోజు విడిచి రోజు వచ్చే నల్ల నీటి మీదనే ఆధారపడి ఇంటి అవసరాలకు త్రాగునీటికి ఈ నీటిపైనే ఆధారపడతారు. ఈ నెల 11న మంగళవారం జలమండలి అధికారులు మంచినీటిని సరఫరా చేయడం జరిగింది. ఆ తరువాత వరుసగా మూడు రోజులపాటు మంచినీటి సరఫరా ఆగిపోయింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సరఫరా గురించి జలమండలి సిబ్బందిని అడిగితే నాగార్జునసాగర్ జలాశయం నుండి ఆటోనగర్ కు నీటి సరఫరా ఆగిపోయిందని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా మంచినీటి సరఫరా చేయాలని శుభోదయ కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ విజయం

## - సంబరాలు చేసుకున్న చేవెళ్ల బిజెపి నాయకులు

**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):** బిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో %ఎ% ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా చేవెళ్ల ప్రధాన చౌరస్తాలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు తినిపించుకుంటూ టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశ రక్షణ బిజెపి పార్టీతోనే సాధ్యమని అలాగే బీహార్ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని నమ్మి బీహార్ ప్రజలంతా ఎన్డీఏ కూటమికి ఓటు వేసి మరో సారి గెలిపించారని అన్నారు. ఎన్డిఏ కూటమికి భారీ విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌండ్ల కృష్ణ గౌడ్, శర్వలింగం, జయశంకర్, సామ మాణిక్య రెడ్డి, పత్తి సత్యనారాయణ,



అశోక్, ఎర్రవలి రాజు, జయసింహారెడ్డి, అభిలాష్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, బాలిరెడ్డి, చాకలి శీను, బురాన్ విట్టలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కి వ్యతిరేకంగా విజయవంతంగా మానవహారం కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నేడు జగద్గిరిగుట్ట బస్టాప్ లో అఖిలపక్ష పార్టీల నాయకులు మరియు బస్తీ కమిటీల నాయకులు విద్యార్థుల ఆధ్వర్యంలో మానవహారాన్ని నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి హాజరై ప్రజల సహకారం తో జగద్గిరిగుట్టలో గంజాయిని నిర్మూలించడానికి పనిచేస్తామని, గంజాయి ఆరోగ్యాన్ని పాడు చేయడమే కాకుండా సమాజంలో ఆశాంతిని సృష్టిస్తుందని, గంజాయి కి ఎక్కువగా విద్యార్థులు, యువకులు అలవాటు పడుతున్నారని దానికి ముఖ్య కారణం ఒత్తిడి, పని భారం, తల్లిదండ్రులు వారిని సరిగ్గా పట్టించుకోకపోవడం, చదువు లేకపోవడం లాంటి కారణాలని కాబట్టి గంజాయి కి అలవాటు పడకుండా ఉండాలంటే చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొంటే ఒత్తిడిని తట్టుకోగలుగుతారని , గంజాయి కి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలను కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఇంకా చైతన్యవంతం చేసి జగద్గిరిగుట్టలో గంజాయి లేకుండా చేయాలని, జగద్గిరిగుట్టలో ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలు అఖిలపక్ష పార్టీల నాయకులు కలిసి స్వచ్ఛందంగా చేయడం ఒక మంచి ముందడుగు అని రానున్న రోజుల్లో కూడా గంజాయికి వ్యతిరేకంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ,సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్య మండల అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, సాయి పంతుల, జనసేన అధ్యక్షుడు సతీష్, టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాజిద్ ,సోషల్ వర్కర్ చికిలే మధుబాబు, హెల్పింగ్ హార్ట్స్ విజయ్, ప్రజానాట్యమండలి బాబు,వివిధ బస్తీల నాయకులు సదానందం, ఖయ్యాం ,సాయిలు, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి ,వెంకటేష్, కుమారస్వామి, అరుణ్, పవన్ రెడ్డి, ప్రవీణ్, జార్జ్, క్యాబ్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, త్రివేణి ,సరిత, ఇంద్ర, జయ, యువజన నాయకులు కీర్తి, వంశీ ,జంబు శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మానవహారం కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లా సముదాయాల లబ్ధిదారులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లా సమదాయాలలోని ఖాళీ స్థలాలలో మసీదు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు వీధి దీపాల ఏర్పాటు, స్మశాన వాటికకు స్థలం కేటాయింపు వంటి సౌకర్యాలను కల్పించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటుతోపాటు అనేక సదుపాయాలను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్



నాయకులు క్రిష్ణ, ధారా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తు కోసం ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ కృషి అపారమని రెవరెండ్ ఫాదర్ సుధీర్




**కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి)** నేటి బాలలే రేపటి పౌరులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు కరెస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఏరువ సుధీర్ ,జగద్గిరిగుట్ట లోని ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, స్కూల్ కరెస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఏరువ సుధీర్ ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథులు రెవరెండ్ ఫాదర్ ఏరువ జోజి రెడ్డి, రెవరెండ్ ఫాదర్ విద్యా సాగర్ లు హాజరై బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి చిన్నారులను అభినందించారు, ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు, బాలల దినోత్సవ సందర్భంగా గత రెండు, మూడు రోజులుగా పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు, కార్యక్రమాల్లో బాగంగా వ్యాస రచన పోటీలు,సింగింగ్, ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ వంటి కార్యక్రమాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా ఎంపికైనటువంటి విద్యార్శలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా హాజరైన రెవరెండ్ ఫాదర్ దేవ జోజి రెడ్డి మాట్లాడుతూ, పండిత్ జవహర్లాల్ నెహ్రూ ఆశయాలను, ఆయన సంకల్పాన్ని గురించి తెలియజేస్తూ ,బాలల దినోత్సవ ప్రత్యేకతలను వివరించారు,అలాగే విద్యార్థులకు వారి చదువు పట్ల ఉండాల్సిన బాధ్యతను గుర్తు చేస్తు బంగారు భవిష్యత్ ను ఏ విధంగా రూపుదిద్దు కోవాలో తెలియజేస్తు, ప్రదానోపాధ్యాయులు, రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల సుధీర్ , చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక మైన నైపుణ్యాలను, చైతన్యాన్ని వెలికి తిసుకురావడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని. నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్నారు అని తెలిపారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థుల బంగారు భవితకు బాట వేసేందుకు శాయశక్తుల కృషి చేస్తుందని అన్నారు

# పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..!

**- మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన**

**- సైబర్ నేరాలు దాదాపు చరవానితోనే జరుగుతున్నాయి**

**- బాలానగర్ సీఐ నరసింహ రాజు**



**బాలానగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :**దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలానగర్ మండలం గిరీనగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల ప్రియతముడు 'చాచా నెహ్రూ' చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు, వారు భావి భారతావనికి స్వప్నాలని అన్నారు. చెడు మార్గాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆయన వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు తమను చెడు వైపు ఉసిగొలిపే మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.

**సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తత అవసరం:**మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. దాదాపు 80% సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని, 'ఈజీ మనీ' అనేది మోసం అని తెలిపారు. గొప్పవాళ్లు కావాలని తల్లిదండ్రులు ఆశిస్తుంటే, కొంతమంది యువత మాదకద్రవ్యాల వినియో గం వల్ల తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బం ది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే తక్షణమే డయల్ 100కు లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ నర్సింహా రాజు ప్రజలకు సూచించారు.

# నవీన్ యాదవ్ గెలుపుతో కూకట్ పల్లి డివిజన్ లో అంబరాన్నంటిన సంబరాలు

**- రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీదే**

**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ అధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలును చూసి ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నాడు కంటోన్మెంటు, నేడు జూబ్లీహిల్స్, రేపు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్పీ పరశురాం, శ్రీరాముడు వెంకటేష్, కన్నారావు, సోఫాన్ రావు, మేరాజ్, శంకర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, ముత్తయ్య, రాజు, అరుణ్, వెంకట్ యాదవ్ ఎల్లారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోట్ల వాసుదేవ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురంకి చెందిన కోట్ల వాసుదేవ్ నీ నియమించి న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నకి ప్రత్యేకంగా ధన్యవాదములు. తెలియజేస్తూ అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు నల్లాల ఓదెలు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఒట్టే జానయ్య యాదవ్, సంగం సూర్యారావుకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదములు తెలుపుతూ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని సంస్థగత దిశగా అన్ని మండల కేంద్రాలను నియో జకవర్గ కేంద్రాల్లో పార్టీని బలోపేతం చేస్తానని బీసీలను రాజకీయంగా చైతన్య పరుస్తూ రాజ్యాధికార దిశగా అడుగులు వేసే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి పార్టీ ముఖ్య నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి నవంబర్14 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాముల రామస్వామి ,గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ. 3వేలు మరియు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్త చనిపోయిన విషయం తెలుసుకొని రూ. 4వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కోల్పోవడం బాధాకరంగా ఉందని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,తుమ్మ నరసింహ,బోళ్ళ యాదగిరి ముదిరాజ్,మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,గ్రామ అధ్యక్షుడు రమేష్,కటిక వెంకటేష్ ,పురుషోత్తం,పోతుగంటి సురేష్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కనకదుర్గమ్మ కోస్ట విగ్రహాల కళావాహన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి )**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కోస్ట విగ్రహాలు దెబ్బతిన్న కారణంగా కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ఉన్నటువంటి కోస్ట విగ్రహాలకు ఆలయ ధర్మకర్త శ్రీమాన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి , గ్రామ పెద్దలు లీడర్ కొలన్ నరసింహారెడ్డి మరియు వారి ధర్మపత్ని పద్మమ్మ ఆధ్వర్యంలో అమ్మవారి కోస్ట విగ్రహాలకు కళావాహన కార్యక్రమం చేయడం జరిగింది. దెబ్బతిన్న విగ్రహాలను తొలగించి నూతన విగ్రహాలు ప్రతిష్టించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బొర్రా అశోక్ ,బొర్రా చందు మరియు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పై నవీన్ యాదవ్ ఘన విజయం

**- బాలానగర్ లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



**బాలానగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లో కూకట్ పల్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంధ్ శేఖర్, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ మెంబర్ జిల్లా శివ, మైనారిటీ నాయకుడు అక్రమ్,తిరుపతయ్య యాదవ్, పుట్టపగ రాము, సురేందర్, రాము సాగర్, పీటర్, నాగరాజు యాదవ్, ఇమ్రాన్, శ్రీకాంత్ ముదిరాజ్  కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :**ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి, ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా విజయ సారధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపుతో మూడుచింతపల్లి కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తాం**

**మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్**



**శామీర్ పేట్, నవంబర్ 14,(ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో శుక్రవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ప్రజా ప్రభుత్వానికే పట్టం కట్టారని, రానున్న రోజుల్లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి జగన్నాథం, వేణుగోపాలరావు,ఇగ్రి రవీందర్ రెడ్డి, వంగా వెంకట రమణారెడ్డి, గుర్రం బస్వా రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, కిసరి నర్సిములు ముదిరాజ్, మర్యాల వీరేషం గుప్తా, బండి రవి, మల్లా రెడ్డి, లక్ష్మణ్, జయల పాండు, దామోదర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

**- లబ్ధిదారులకు చెక్కును అందజేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరమని టీ పిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్గూడ గ్రామానికి చెందిన ఉడగండ్ల విలియమ్ కూతురు ఉడగండ్ల బ్లెస్సి అనే యువతి అనారోగ్యం గురించి తెలుసుకున్న బండి రమేష్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఒక పూట ఆహారం స్వీకరించే పరిస్థితి లేకున్నా ఆమె ఆరోగ్య ఆర్థిక సహాయం కోసం అత్యవసర నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి (ఎల్ ఓ సి)క్రింద లక్షా యాభై వేల రూపాయలు (150000.00) మంజూరు చేయించి చెక్కును శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని నిరూపించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,పుష్ప రెడ్డి, లక్ష్మయ్య ,ప్రకాష్ ముదిరాజ్ , చున్ను పాషా ,మేఘనాథ్ ,మహేష్ ,మధు ,గోపాల్ చౌదరి ,వాసు, ఎజాజ్, రాజు ముదిరాజ్ దితరులు పాల్గొన్నారు.

# మా పాలనను ప్రజలు ఆశీర్వదించారు, కాంగ్రెస్ పార్టీకి లభించిన ఆధిక్యతో ప్రజాపాలన సత్తా చూపించాం

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పాలనకు నిదర్శనం**

**- సీఎం రేవంత్ రెడ్డి సమర్ధ పాలనా టీపీసీసీ చీఫ్ మహష్ మార్ గౌడ్ కార్యాచరణతో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తుంది**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యదవ్ గెలుపు సంబరాల్లోపాల్గొని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హర్షం వ్యక్తం చేసి గాంధీభవన్ లో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మా అభ్యర్థి పక్కా లోకల్ బిసీ బిడ్డ, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి .10 ఏళ్లు ఏమి చేయలేని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిన ప్రజలు విశ్వసించలేదు. బిఆర్ఎస్ సెంటిమెంట్ రగిలించిన ప్రజలు విశ్వసించలేదు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసిన ప్రజలు నమ్మలేదు. మేము ఎవరిని బుల్డోజ్ చేయలేదు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశాము అని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలు తగ్గించుకోవాలి అన్నారు. మేము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మమ్మల్ని గెలిపించాయి. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మా గెలుపు మంత్రాలుగా పనిచేశాయి. సీఎం, మా ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితం. మంత్రివర్గం కార్యకర్తలు ప్రజలతో ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఇతర ముఖ్య నేతల సమిష్టి కృషితో విజయం సాధించామన్నారు.

# పరస్పర ఫిర్యాదుల మేరకే ఆకస్మిక సోదలు

**- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ సోదాలు**

**మేడ్చల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మేడ్చల్ పట్టణంలోని జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై అవినీతి ఆరోపణలు రావడంతో అవినీతి నిరోధక శాఖ హైదరాబాద్ రేంజ్ డిఎస్పి గంగసాని శ్రీధర్ 17 మంది అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు శుక్రవారం మధ్యాహ్నం నుండి చేపట్టారు. కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో సుమారు 10మంది డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకొని వారి సందేహాలపై విచారిస్తున్నట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. ప్రతి డాక్యుమెంట్ రైటర్ ను వారి డాక్యుమెంట్స్ ని క్షుణ్ణంగా ఏసీబీ అధికారులు పరిశీలించనున్నట్లు ఆయన మీడియా ముఖంగా వెల్లడించారు. ఏదైనా డాక్యుమెంట్ విషయంలో అనుమానం కలిగితే డాక్యుమెంట్ కు సంబంధించిన



వ్యక్తులను పిలిపించి విచారణ చేస్తామని స్పష్టం చేశారు. ఈ సోదాలు నేడు ఉదయం వరకి కొనసాగే అవకాశం ఉందని చెప్పారు.

# బోయిన పల్లిలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్.

**బోయినపల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమంగా గంజాయి రవాణాలో నిమగ్నమైన ఇద్దరు వ్యక్తులను బోయినపల్లి పోలీసులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా పట్టుకుని అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, ఎస్ఐ నందిత కిరణ్ వివరాల ప్రకారంయహస్మత్పేటకు చెందిన ప్రేమ్ కుమార్రాయ్ (47), ఓల్డ్ బోయినపల్లికి చెందిన మహ్మద్ నసీమ్ అలియాస్ నసీమ్ (37) కొంతకాలంగా గంజాయి విక్రయిస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిఘా పెట్టిన పోలీసులు, గురువారం బోయినపల్లిలోని కల్యాణ్ థియేటర్ సమీపంలో గంజాయి విక్రయం చేయడానికి వచ్చిన నిందితులను అడ్డుకుని తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి ఉన్న డబ్బాలు దొరికాయి. విచారణలో వారు దాచిన ప్రదేశం వద్ద నుంచి కూడా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు కిలోన్నర గంజాయి, ఒక ద్విచక్రవాహనం, సెల్ఫోన్లు పోలీసుల చేతికి చిక్కాయి.అరెస్టు చేసిన ఇద్దరినీ శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు అని పోలీసులు తెలిపారు.

# మహమ్మారి గంజాయికి బానిసలు కావద్దు

- హీరోని ఆమని
- కెమెరా స్టార్ట్ కొట్టి షూటింగ్ ప్రారంభించిన
- ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం
- మాభూమి సినిమా డైరెక్టర్ బి నర్సింగ్ రావు
- శిశు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత



**మొయినాబాద్ :నవంబర్ 14 (ప్రజా జ్యోతి )** విలువైన జీవితాలను కాపాడుకుందాం మామమ్మారి గంజాయి డ్రగ్స్ కి దూరం అవుదాం కొడుకుల్లారా బిడ్డలారా దారి తప్పుతున్న ఆ మహంకారి గంజాయికి బానిసలు అవుతున్నారు అంటూ భాషా సంస్కృత శాఖ ఆధ్వర్యంలో రచన నేర్నాల కిషోర్ గానం రమాదేవి పాటను షూటింగ్ మొయినాబాద్ మున్సిపాలిటీ హిమత్ నగర్ చైతన్య డీమ్ యూనివర్సిటీలో శుక్రవారం నాడు షూటింగ్ నిర్వహించారు ప్రాంగణమంతా విద్యార్థులతో సందడిగా కోలాహలంగా ఏర్పడింది. ముందుగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం క్లాప్స్ కొట్టగా మా భూమి డైరెక్టర్ బి నర్సింగ్ రావు కెమెరా ఆన్ చేసి షూటింగ్ ప్రారంభించారు నటి ఆమని అద్భుతంగా తన పర్ఫామెన్స్ చూపించారు నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై చదువులను మధ్యలో మానేస్తూ గంజాయి డ్రగ్స్ అలవాటై విలువైన జీవితాలను మధ్యలోనే ఆపేయడం బాధాకరమని నేటి సమాజానికి ఇలాంటి సాహిత్యంతో కోడుకున్న పాటలు భవిష్యత్ తరాల విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ పాట భవిష్యత్తులో అందరినీ ఆలోచింప చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో చైతన్య డ్రీమ్ యూనివర్సిటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, మేకగూడెం బిక్షపతి, ప్రైవేటు ఉద్యోగ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టం సంపత్ కుమార్, కుమ్మరి జనార్దన్,సంపత్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు,

## మోదీ నాయకత్వాన్ని దేశం కోరుకుంటుంది

**- బిజెపి తలకొండపల్లి మండల అధ్యక్షులు తిరుమని రవి గౌడ్**



**తలకొండపల్లి నవంబర్14 (ప్రజాజ్యోతి):** ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వమే దేశం కోరుకుంటుందని దానికి అనుగుణంగానే బిహార్ ఫలితాల్లో మరోసారి రుజువైందని తలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్ అన్నారు.ఇటీవల జరిగిన బీహార్‌లో ఎన్నికలలో శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి.ఈ ఫలితాలలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంలో తిరుమని రవి గౌడ్ ఆనంద వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ..దేశ రక్షణలో ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ సేవలు అమోఘమని దేశ ప్రజలందరూ ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు.ప్రధానమంత్రి నిరంతరం దేశ రక్షణ కోరుకునే వ్యక్తిని వారు కొనియాడారు.

# బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి
- ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి
- షరతులు లేకుండా కేంద్రం పత్తిని కొనుగోలు చేయాలి
- పండించిన పత్తికి మద్దతు ధర లభించేలా చూడాలి
- నిషేధిత జాబితాలో ఉన్న రైతుల పేర్లను తొలగించాలి
- బహిరంగ మార్కెట్ కంటే మూడింతల పరిహారం ఇవ్వాలి
- రైతులకు న్యాయం జరిగేందుకై ఉద్యమాలు చేపడతాం



**యాచారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజలంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని వ్యతిరేక విధానాలపై ప్రజలంతా సంఘటితంగా పోరాడాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం గున్గల్ లో సిపిఐఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలైన సిబిఐ, ఈడిఐ, ఎన్నికల సంఘం నియమావళిని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. దేశంలో బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని, అక్రమ పద్ధతుల్లో బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని చెప్పారు.బీహార్ లో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలగించిందని ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఆర్జేడి, లెఫ్ట్ పార్టీలు పదేపదే చెప్పాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బీసీల రిజర్వేషన్ తోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించింది అన్నారు. పత్తి రైతులు పండించిన పంటను షరతులేవి లేకుండా కొనుగోలు చేయాలని పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కిసాన్ యాప్ వల్లే రైతులు సమస్యలతో సతమతమవుతున్నారని మండిపడ్డారు. వెంటనే సిసిఎల్ సెంటర్లను ప్రారంభించి పత్తిని కొనుగోలు చేయాలని తద్వారా రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా బాధిత గ్రామాల్లో నిషేధిత జాబితాలో ఉన్న రైతు పేర్లను వెంటనే తొలగించాలని రైతులందరికీ రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. మొండిగౌరెల్లి రెవెన్యూలో 127, 68, 19 సర్వే నెంబర్లలో ఉన్న భూములకు బహిరంగ మార్కెట్ కంటే మూడింతలు ఎక్కువ పరిహారం రైతులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతులకు న్యాయం జరిగేందుకై రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామెల్, డి రామచంద్, కే భాస్కర్, డీ జగదీష్, ఈ నరసింహ, కే జగన్, చంద్రమోహన్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నరసింహ, సిహెచ్ జంగయ్య, రావుల జంగయ్య, అంజయ్య, జగన్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి ప్రజా సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్‌కు అన్నకూట మహోత్సవ ఆహ్వానం



**కంటోన్మెంట్/సికింద్రాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**తాడుబందు వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న శ్రీ అన్నకూట మహోత్సవానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు ఆలయ అధికారులు శుక్రవారం ఆహ్వానం అందజేశారు.తుకారాం గేట్‌లోని ఎమ్మెల్యే నివాసాన్ని సందర్శించిన ఆలయ ప్రతినిధులు, మహోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేసి, కార్యక్రమానికి అతిథిగా హాజరు కావాలని కోరారు. అనంతరం ఆలయ అధికారులు వేదపండితుల చేత ఎమ్మెల్యే కి ఆశీర్వచనం అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి నవంబర్14 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో వంకూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది.పడకల్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు పండు,జెల్లెల జంగయ్య,చౌటి విజయ్ కుమార్,జెనిగే నరసింహ,జెల్లెల పేద్దయ్య,స్వామికుమార్,కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్లో ఘనంగా ఖేల్ ఉత్సవ్ 2కే25

- ఘనంగా బాలల దినోత్సవం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



**చేవెళ్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్లో బాలల దినోత్సవం వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఖేల్ ఉత్సవ్ 2కే25 ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యార్థులు తమ కలలను సహకారం చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. జనవరి 26 కు నిర్వహించే క్రీడల్లో సత్య సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఖో ఖో కబడ్డీ వాలీబాల్ టంగ్ ఆఫ్ వార్ అథ్లెటిక్స్ వంటి ఆటల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. చిన్నారులు చాచా నెహ్రూ వేషంతో ఆకట్టుకున్నారు. పాఠశాలలో కొత్తగా బ్యాండ్ టీం 15 నిమిషాలు తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాల అసెంబ్లీని విద్యార్థులకు బదులు ఉపాధ్యాయులు నిర్వహించారు. ప్రసంగాలు ఫన్నీ వార్తలు నృత్య పాటలు మొదలైన వాటితో విద్యార్థులను ఎంతోగాను అల్లరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నుంచి ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ నిర్మాణం

## - భారతదేశ గిరిజన పునరుజ్జీవనం

**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**దశాబ్దం క్రితం భారతదేశంలో 'గిరిజన' అనే పదం తరచుగా వెనుకబాటుతనం,పాఠశాలలు లేని మారుమూల గ్రామాలు, నీటి కోసం మైళ్ల దూరం నడిచే తల్లులు,అవకాశాల కోసం అడవులను విడిచిపెట్టి వెళ్లే యువత వంటి పరిస్థితులను గుర్తు చేసేది. అయితే ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఈ కథ మారింది.మనుగడ నుండి విజయం దిశగా ప్రయాణం కొనసాగింది. ఒకప్పుడు భారత్‌లో విస్మరణకు గురైన గిరిజనులు నేడు దేశ వృద్ధి,ఆత్మగౌరవానికి ఆధారంగా నిలుస్తున్నారు.గిరిజన సాధికారత అనేది కేవలం ఒక నినాదంగానే కాకుండా మొదటిసారిగా న్యాయం,గౌరవం,అవకాశాల పునాదులపై నిర్మించిన చైతన్యవంతమైన ఉద్యమంగా రూపుదాల్చింది.విస్మరణ నుంచి అభివృద్ధి కేంద్రంగా గిరిజనులు 2014లో ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి భారత్‌లో గిరిజన అభివృద్ధి కేవలం ఒక మంత్రిత్వ శాఖతో చాలా తక్కువగా రూ. 4,498 కోట్ల బడ్జెట్‌తో కూడిన సంకుచిత విధానానికే పరిమితమైంది. అయితే గత దశాబ్ద కాలంలో ఈ దృక్పథం ఒక జాతీయ స్థాయి ఉద్యమంగా పరిఢవిల్లింది. నేడు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక (డీఏపీఎస్టీ) కింద ఏకంగా 42 మంత్రిత్వ శాఖలు గిరిజన సంక్షేమానికి క్రియాశీలకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఫలితంగా గిరిజనులకు సంబంధించిన 2014లో ఉన్న రూ. 24,000 కోట్ల వ్యయం 2024%-%25 నాటికి ఏకంగా రూ. 1.25 లక్షల కోట్లకు అంటే సుమారు ఐదు రెట్లు పెరిగింది.సమ్మిళిత వృద్ధిపై ప్రభుత్వ నిబద్ధత లోతుగా పాతుకుపోయిందనడానికి నిదర్శనంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్ ఒక్కటే రూ. 13,000 కోట్లకు అంటే మూడు రెట్లు పెరిగింది. విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశుద్ధ్యం వంటి కీలక రంగాలలో 200కు పైగా పథకాలను డీఏపీఎస్టీ చేపడుతోంది. ప్రభుత్వంలోని ప్రతి విభాగం గిరిజన పురోగతిలో పాలుపంచుకునేలా ఇవి చూసుకుంటున్నాయి. అటవీ హక్కుల చట్టం కింద 25 లక్షల పట్టాల పంపిణీ అయినా.. లేదా పీఎంఏవై 2.0 కింద గిరిజన కుటుంబాల కోసం నిర్మించిన 1.11 లక్షల గృహాలు అయినా.. ప్రధాని మోదీ



నాయకత్వంలో ఈ దశాబ్దం గిరిజన సంక్షేమాన్ని నామమాత్రపు ఎజెండా స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వ ప్రధాన జాతీయ ప్రాధాన్యతగా మార్చివేసింది.2014లో, గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పరిమితంగా, అసమానంగా ఉండేది. ఆరోగ్య కేంద్రాలు తక్కువగా, నిపుణుల సేవలు అతి స్వల్పంగా, వ్యాధి నిర్ధారణ పరీక్షలు దాదాపు లేనట్లుగా ఉండేవి ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో లక్షిత మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రత్యేక మిషన్ల ద్వారా ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో ఒక ఆరోగ్య ఉప కేంద్రం 5,000 మందికి, ఒక పీహెచ్‌సీ30,000 మందికి, ఒక సీహెచ్‌సీ 1.2 లక్షల మందికి సేవలు అందించేవి. కొండ, గిరిజన ప్రాంతాలలో విషయంలో ఈ ప్రమాణాలను సడలించారు. ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు వరుసగా 3,000, 20,000, 80,000 మందికి సేవలు అందించేలా నిబంధనలను రూపొందించారు. దీంతో మారుమూల ప్రాంతాల్లో సైతం ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి వచ్చింది.ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గిరిజనుల జీవనోపాధి కూడా పూర్తిగా మారిపోయింది.4,550కి పైగా వన ధన్ వికాస్ కేంద్రాలను మంజూరు చేశారు. వీటి ద్వారా 12.8 లక్షల గిరిజనలు లబ్ధి పొందారు.వీళ్లు రూ. 129 కోట్ల విలువైన విక్రయాలు చేశారు.వీటి ద్వారా 37,000 మందికి పైగా వ్యవస్థాపన విషయంలో శిక్షణ పొందారు. ఈ వ్యవస్థాపకులలో 85 శాతం మహిళలే ఉండటం విశేషం.ట్రైఫెడ్, ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ ద్వారా గిరిజన వ్యవస్థాపకత అనేది కొత్త ఉత్తేజాన్ని పొందింది.117 ఔట్‌లెట్ల ద్వారా 13,000కు పైగా గిరిజన ఉత్పత్తులను ట్రైఫెడ్ మార్కెటింగ్ చేస్తోంది.గిరిజన వ్యాపారాలను బలోపేతం చేయడానికి ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ.. 2020%-%25 మధ్య రూ. 16,650 కోట్ల రుణాలను పంపిణీ చేసింది.ఇది మాత్రమే కాకుండా ధర్తి ఆబా ట్రైబ్ ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా గిరిజన అంకురాలు వస్తున్నాయి.రూ. 50 కోట్ల ఇన్నోవేషన్ ఫండ్, ఐఐటీలు- ఐఐఎంల నుంచి మార్గదర్శకత్వంతో ఈ అంకురాలు గిరిజన వ్యాపారాలకు కొత్త నిర్వచనం ఇస్తున్నాయి.సిక్కింలో ఎకో-టూరిజం నుంచి నాగాలాండ్‌లో ఆర్గానిక్ ఆరోగ్య సంరక్షణ బ్రాండ్‌ల వరకు ఇవి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

# డయాబెటిస్ వాక్ నిర్వహించిన గురునానక్ కేర్ హాస్పిటల్స్

## -ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహంపై అవగాహన

**హైదరాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గురునానక్ కేర్ హాస్పిటల్స్ డయాబెటిస్‌పై అవగాహన కల్పించడానికి డయాబెటిస్ వాక్ ను నిర్వహించింది. ముందుగానే గుర్తించడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవగాహన నడక గురునానక్ కేర్ హాస్పిటల్స్ వద్ద ప్రారంభమై ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు వెళ్లి, అక్కడి నుంచి తిరిగి ఆసుపత్రి ప్రాంగణంలో ముగిసింది. ఈ అవగాహన నడకకు జనరల్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కె.ఎస్.మియోనుద్దీన్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, రీజినల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ జి.సూర్య ప్రకాష్, సీనియర్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ కందుల, జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్




ఇమ్రాన్ ఖాన్, అలాగే గురునానక్ కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ భారతి జెట్టి నాయకత్వం వహించారు. మధుమేహంపై కమ్యూనిటీ స్థాయిలో అవగాహన పెరిగితే వ్యాధి భారాన్ని తగ్గించవచ్చనే సందేశాన్ని బలంగా చాటుతూ, సీనియర్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఓల్డ్ బోయిన్ పల్లిలో సంబురాలు.

**బోయిన్ పల్లి, నవంబర్14. (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆనందోత్సాహాలు అలుముకున్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాస్మత్ పేట్ చౌరస్తా, అంజయ్య నగర్, స్టార్ పాయింట్ హోటల్ చౌరస్తాలో భారీగా ఏర్పాటు చేసిన సంబురాల కార్యక్రమాలు అంబరాన్నంటాయి.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన స్వయంగా స్వీట్లు పంచిపెట్టి, క్రాకర్లు కాల్చి కార్యకర్తలతో కలిసి విజయం వేడుకల్లో పాల్గొన్నారు.కాంగ్రెస్ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించగా, "కాంగ్రెస్ జిందాబాద్" నినాదాలతో డివిజన్ మార్మోగింది. రాష్ట్ర అభివృద్ధికి ఈ గెలుపు ఒక కీలక మలుపు అని నాయకులు పేర్కొన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తన సత్తా చాటనుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు షాయినా, సందీప్, మల్లేష్, బాల్రాజు, బాల్రం, రాజు, కనకరాజు, వెంకటేష్, అహ్మద్, ముస్తాఫా అలీ, ఆక్తర్, గౌస్, అక్రమ్, షబీర్, అస్లాం, పాషా, వినయ్, ప్రవీణ్, రాజు, అశోక్, సాదత్ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్స్ చికిత్స కోసం ఎల్ ఓ సి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్



**సికింద్రాబాద్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** తిరుమలగిరి వార్డ్%-%7 సాయిబాబా హట్స్‌కు చెందిన కావలి మోహన్ కి వైద్య చికిత్స ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ ఓ సి ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం తుకారాం గేట్‌లోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మోహన్ త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సదుపాయాలు మరింత బలపడే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం పట్టుదలతో చదవాలి

**- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పూలపల్లి పృథ్వీరాజ్**
**- బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**



**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):**విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాల ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పూలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూలపల్లి పృథ్వీరాజ్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తులో విద్యార్థులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని, తల్లిదండ్రుల కన్న కలలను నెరవేర్చాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే పట్టుదలతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరే వెంకటేష్ షాబాదు శ్రీను ఎండి గౌస్, మహెూద్, పూలపల్లి మణికాంత్, పవన్, తరుణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సాయమందించడంలో ఎప్పుడూ ముందుంటాను

**మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్**

**వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేత**



**యాచారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** ఓ నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చి చేదోడు వాదోడుగా నిలిచారు మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్. మండల పరిధిలోని నంది వనపర్తికి చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఓ పేదింటి వివాహానికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ కూతురు వివాహానికి రాజు నాయక్ రూ..10 వేల ఆర్థిక సాయం అందజేసి చేయూతనిచ్చారు. అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు భారం కావొద్దన్న ఉద్దేశంతోనే మానవతా దృక్పథంతో తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశానని చెప్పారు. పేద కుటుంబాలకు సాయం అందించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో సంతోషాన్నిస్తుందన్నారు. నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారోజు శ్రీనివాస్ చారి ఇతరులు ఉన్నారు.

## సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల నవంబర్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెనలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా, పాత్రికేయులు రాకేష్, రాజశేఖర్ రెడ్డి, రమేష్, ప్రవీణ్ లు బాలల దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు.

## లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**మొయినాబాద్, నవంబర్14 (ప్రజా జ్యోతి )** లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, తహసిల్దార్ గౌతం కుమార్, టీపీసీసి సభ్యులు షాబాద్ దర్శన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామా అభివృద్ధి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**- యువ నాయకులు షాపురం రాజు(మాణిక్యం)**

**- సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం**



**మొయినాబాద్, నవంబర్ 14( ప్రజా జ్యోతి )** గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని యువ నాయకులు షాపురం రాజు (మాణిక్యం ) అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని రెండు కాలనీలలో సొంత నిధులు వెచ్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రజాప్రతిని ధులు, గ్రామస్తుల తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెడ్డిపల్లి గ్రామాభివృద్ధియే తన లక్ష్యమన్నారు. గ్రామంలో మౌలికసదుపాయాల కల్పనకు తనవంతు కృషి ఎల్లవేళల ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామస్తులు, యువకులు తదితరులున్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు

**సెంటిమెంట్ తో బిఆర్ఎస్ ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కి పట్టం కట్టారు**

**-మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**



**శామీర్ పేట్, నవంబర్ 14,(ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయం లో కాంగ్రెస్ మా పై మరింత బాధ్యత పెరిగిందని, రాష్టంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టితోనే సాధ్యం అవుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్యర్యంలో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించామని, ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధి లో మరింత ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ తుంకి భిక్షపతి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్ , మాజీ %వీూజ% బొగ్గుల వెంకటేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రామ్ రెడ్డి , తంటం యాదగిరి , భూమి రెడ్డి నవీన్ రెడ్డి, నాగమల్ల రెడ్డి , ముద్దం రాఘవ రెడ్డి , చిలుగురి మల్లేష్ , ఊరడి వెంకటేష్, నవీన్ చారి , యూసఫ్ ,తుంకి లక్ష్మయ్య , నాటకారీ వెంకటయ్య, అబ్బగౌని వినోద్ తుంకి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ జోన్ లో ట్రావెల్ ఏజెన్సీలతో సమన్వయ సమావేశం




**సికింద్రాబాద్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సిటీ కమిషనర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ట్రావెల్ ఏజెన్సీల యజమానులు, మేనేజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ఏసీపీలు, ఎస్ఎచ్ఓలు తో పాటు 50 కి పైగా ట్రావెల్ ఏజెన్సీ ప్రతినిధులు హాజరయ్యారు.డీసీపీ రష్మి పెరుమాల్ మాట్లాడుతూ ట్రావెల్ ఏజెన్సీలు చట్టబద్ధంగా భద్రతా ప్రమాణాలకు లోబడి పని చేయాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ వ్యవహారాల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రయాణికుల తప్పనిసరి ప్రతి ఒక్కరి ఐడి ధృవీకరణ,కార్యాలయాలు, బస్సుల్లో సీసీటీవీ ఏర్పాటు,స్టాఫ్ బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ తప్పనిసరి, వాహనాల ఫిట్నెస్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించడం, అనుమానాస్పద బుకింగ్స్ పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. రాత్రి పికప్ పాయింట్ల వద్ద తగిన వెలుగుల ఏర్పాటు చేయాలి అని డీసీపీ రష్మి పెరుమాల్ స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# పుట్టాపహాడ్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం

**- స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు**



**కులకచర్ల, నవంబర్ 14 ప్రజాజ్యోతి** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చిల్ల లక్ష్మి , తెలియజేశారు. శుక్రవారం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుజ నాయక్ అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం అనగా ఈ ఒక్కరోజు డీఈవో షాహీరా బేగం, మండల విద్యాధికారిగా కే అమూల్య, ప్రధానోపాధ్యాయురాలుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా నేహా రెడ్డి, నిహారిక, అర్చన, అనూష, అష్రఫ్ అలీ, ముజామిల్, గణేష్, వారి వారి పాత్రల్లో లీనమై ముద్దు ముద్దు మాటలతో చక్కని ప్రతిభా కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శ్రీశైలం, బి వెంకటయ్య, సత్యం, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామ నాయకులు కే తుల్జారాం, జె కృష్ణయ్య రిటైర్డ్ ఆర్మీ, కుర్మయ్య, పేరపల్లి వెంకటేష్ గౌడ్, ఎండి అబ్బు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన

**- అలరించిన చిన్నారి ఆరాధ్య నృత్య ప్రదర్శన**

**పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలో మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారి ఆరాధ్య నృత్య ప్రదర్శన పాఠశాల బృందాన్ని అలరించింది. మంగళవారం మహానగరం లోని రవీంద్ర భారతి లో నాట్య ప్రదర్శనకు ప్రధాన ప్రశంసలు రావడంతో ఆరాధ్యకి పాఠశాల బృందం చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారి నృత్య ప్రదర్శన విద్యార్థి విద్యార్థులను పాఠశాల బృందాన్ని అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పథంలో పరిగి నియోజకవర్గం...

**- 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు**

**- 140 ఎకరాల్లో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు**

**- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :**పరిగి పట్టణం దగ్గర గల ప్రాంతాలు హెచ్.యం.డి.ఏ పరిధిలో కి వచ్చాయని, కావున మరిన్ని నిధులు మంజూరు అవుతాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు అలాగే 25 కోట్ల రూపాయలు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయని, అదేవిధంగా పరిగి పట్టణంలో ఒక అధునాతన మైన పార్కు నిర్మిస్తున్నామని తెలిపారు. 140 ఎకరాల్లో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు నిర్మిస్తున్నామని, లక్నాపూర్ లో టూరిజం ఏర్పాటు కోసం 5 కోట్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఇప్పటికే 2 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. హెచ్.యం.డి.ఏ ఆధ్వర్యంలో మరిన్ని ప్రతిపాదనలు చేస్తున్నాం అని అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో 30 లక్షలతో ఓపెన్ జిమ్ కొరకు ఈ నెల 5 న ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయలతో త్రాగునీటి కొరకు వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డు ఓఆర్ఆర్ కి అనుసంధానం చేస్తు హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పరిగి ప్రాంతం నుండి పోతుందని, అదేవిధంగా ఇంకో రేడియల్ రోడ్డు లగచర్ల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ మిర్జగూడ ఆర్టీసి బస్సు ప్రమాదం బాధాకరం అన్నారు. చేవెళ్ల%–%మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్స అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు. అదేవిధంగా, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసి, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు.

## మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే టిఆర్ఆర్

**- లక్నాపూర్ లో ఉచిత చేపపిల్లల పంపిణీ**



**పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :**పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మత్స్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి వదిలారు. ఈ ఏడాది నియోజకవర్గంలోని దోమ, పరిగి, పూడూరు, కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల్లోని 266 చెరువుల్లో 38 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా అందిస్తోందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మత్స్యకార కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం చేప పిల్లల పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం గ్రామస్థాయికి తీసుకెళ్తోందని అన్నారు.

# జ్ఞాన సంపదను ప్రజలకు చేరువ చేయడమే గ్రంథాలయాల లక్ష్యం

**-వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం సుధీర్**




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):** జ్ఞాన సంపదను ప్రజలకు చేరువ చేయడమే గ్రంథాలయాల ప్రధాన లక్షమని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిరి రాజేష్ రెడ్డి . జిల్లా గ్రంథాలయ సంస్థ వికారాబాద్, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమమును ఘనంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో లభించే జ్ఞానసం పదను ప్రజలకు చేరువ చేయడం, వివిధ వయస్సుల వారికి అనుగుణంగా రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో వారోత్సవాలను నిర్వహించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రూప్ చర్చలు మరియు పుస్తక పఠనం ద్వారా సాధారణంగా నాలుగు రోజులు పట్టి విజ్ఞానాన్ని ఒక రోజులో పొందగలుగుతారు అని పేర్కొన్నారు. విజ్ఞానాన్ని కేవలం పోటీ పరీక్షలకు పరిమితం కాకుండా, దినచర్యలో ఒక భాగంగా ప్రశాంతంగా అధ్యయనం చేసే వారు జీవితంలో నిజమైన పురోగతిని సాధిస్తారని తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు క్రమశిక్షణ, పఠన అలవాటు, లోతైన ఆలోచన వంటి అంశాలపై మేలుకువలు పాఠకులకు అందించాడు. నెహ్రూ, అంబేద్కర్, ఎస్. ఆర్. రంగనాథన్ వంటి మహనీయుల జీవన సత్యాలు, క్రమశిక్షణ, వారు సాధించిన విజయాలు మనకు శాశ్వత ప్రేరణ" అని, వారి జీవితం గురించి చర్చించే అవకాశం కల్పించినందుకు కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైందని పేర్కొన్నారు. గ్రంథాలయాల పాత్రను విశదీకరిస్తూ ప్రధాన అతిథులు మరియు అధ్యక్షులు పాఠకులకు ముఖ్యాంశాలను తెలియజేశారు: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించడంలో, సంస్కృతిని కాపాడటంలో, అభ్యాస ప్రక్రియను ప్రోత్సహించడంలో కీలక కేంద్రాలు, అందుకే వాటిని "జ్ఞాన హృదయం" అని పిలుస్తారు. పుస్తకాలు, పత్రికలు, ప్రత్యేక డేటాబేస్ లు వంటి భౌతిక మరియు డిజిటల్ వనరులను అందిస్తూ వయస్సు, అందరికీ . ప్రాంతం, భాష, కుల-మత సంబంధం చారిత్రక గ్రంథాలు మ్యాపులు వంటి వారసత్వాన్ని సంరక్షించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యదర్శి, పేరం. సురేష్ బాబు మాట్లాడుతూ 58వ గ్రంథాలయ వారోత్సవంలో కార్యక్రమాలను వివరించడం తోపాటుతేదీ15-11-2025 న అరుదైన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగునని అందరూ పాల్గొని గ్రంథాలయంలో గల విజ్ఞాన సంపదను వీక్షించగలరని తెలియపరిచినారు. కార్యక్రమంలో గ్రంథాల సిబ్బంది పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లను అందజేసిన ప్రభుత్వం:

**నూతన కంప్యూటర్లను ప్రారంభించిన తాజా మాజీ కౌన్సిలర్ :**



**నవంబర్ నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పురపాలిక పరిధిలోని మూడో వార్డు పాతా కొడంగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బాలల దినోత్సవం చాచా నెహ్రూ పుట్టినరోజు శుభ సందర్భంగా ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లను అందజేసిందని వార్డు తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం మొట్టమొదటి భారత ప్రధాని చాచా నెహ్రూ జన్మదినోత్సవం మరియు బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తమ వార్డుల్లో గల ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లను అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా నాటి పౌరులే దేశానికి పట్టుకొమ్మలుగా గ్రామం రాష్ట్రం దేశం సర్వతోముఖాభివృద్ధికి నేటి బాలలే రేపటి యువతరం అని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి నూతన కంప్యూటర్లని ప్రారంభించారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హన్మ్య నాయక్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయుడు శివ సాగర్ , అంగన్వాడి టీచర్ రమాదేవి , శీను నాయక్ తాండవాసులు తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యత అందరిపై ఉంది

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలన్నారు. జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమా దాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రహదారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాద స్తలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా రోడ్లకు ఇరువైపుల పొదలు తొలగించడం , స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికాం ులకు సూచించారు. అదే విధంగా అవసరమున్న ప్రాంతాల్లో బ్లిక్కర్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల్లో మోతాదుకు మించి సామాగ్రిని తీసుకువెళ్ళే వాహనాలపై దృష్టి సారించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆటోలలో కూడా డ్రైవర్ ఇరు ప్రక్కల కూర్చుని ప్రయాణం చేస్తున్నారని అటువంటి వారికి అవగాహన కల్పించి ఇలాంటి ప్రయా ణాలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణా జరిపే వాహనాలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. పెట్రోల్ బంకుల్లో కనీస మౌలిక వసతులైన టాయిలెట్లు, త్రాగునీరు, గాలి మిషన్లు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని వారికి అవగాహన కల్పిస్తూనే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశం లో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ఉమేష్ , శ్రీధర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిఎంహెచ్ఓ సువర్ణ కుమారి లతోపాటు డిఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన..



**కొడంగల్ నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :** ఇండస్ వ్యాలీ పాఠశాలలో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ అగ్నిమాపక అధికారి ప్రభాకర్ మరియు సిబ్బంది హాజరయ్యారు. అగ్ని ప్రమాదాలకు గల కారణాలు, అగ్నిప్రమాదాల రకాలు, అగ్నిమాపక యంత్రాల వాడకం, మరియు అత్యవసర ప్రతి స్పందన పద్ధతులను వివరించారు. అగ్నిమాపక యంత్రాన్ని ఎలా వినియోగించాలో , అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా స్పందించడం ఎలాగో, ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.